# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కష్టాలు

- అభివృద్ధి కొనసాగాలంటే కారుకే ఓటేయాలి
- ఎన్నికల ప్రచారంలో తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి
- వాడవాడల్లో బీఆర్‌ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం

తాండూరు, అక్టోబర్ 29: కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు షురువైతయి...కుర్చీ కోసం కొట్లాడే నాయకులకు ప్రజలను పట్టించుకునేంత సమయం ఉంటుందా...డబ్బులు ఇస్తే జనం ఓటేస్తారా...ఎక్కడనుంచో గిప్పుడొచ్చి ఓట్లేయమంటే కాంగ్రెస్‌కు వేస్తారా? ప్రజల గురించి నిత్యం ఆలోచించే సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతది... తాండూరు నియోజక వర్గం అభివృద్ధికి రూ.1672.49 కోట్లు, ప్రజా సంక్షేమ పథకాలకు రూ.1648.12 కోట్లు తెచ్చిన ఘనత తమదేనని తాండూరు బీఆర్‌ఎస్ అభ్యర్థి పంజుగుల రోహిత్‌రెడ్డి అన్నారు. తాండూరు మరింత అభివృద్ధి చెందాలంటే నియోజక వర్గం ప్రజలందరూ తనను ఆశీర్వదించాలని కోరారు. ఆదివారం తాండూరు మున్సిపల్ పరిధిలోని సాయిపూర్‌తో పాటు పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించంగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా కాలనీల్లో నిర్వహించిన సమావేశాల్లో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏండ్ల బీఆర్‌ఎస్ పాలనలో తాండూరు పట్టణ అభివృద్ధి పనులకు రూ.1191.86 కోట్లు, తాండూరు మండలంలో అభివృద్ధి పనులకు రూ. 236.14 కోట్లు, యాలాల మండలంలో అభివృద్ధి పనులకు 97.77 కోట్లు, బషీరాబాద్ మండలంలో అభివృద్ధి పనులకు 68.18 కోట్లు, పెద్దేముల్ మండలం అభివృద్ధి పనులకు రూ.78.54 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అభివృద్ధి ఇట్లనే కొనసాగాలంటే కారుకే ఓటేయాలని సూచించారు. ప్రాణాలు లెక్కచేయకుండా కొట్లాడి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పరిపాలనలో దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు.

తాండూరు పక్కనే ఉన్న కాంగ్రెస్ పాలిత కర్ణా టక రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు లేవన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్‌తోనే భారతదేశం అభివృద్ధి, పేదల సంక్షేమం సాధ్యమన్నారు. మహిళల కష్టాలు తీర్చడం కోసం మిషన్ భగీరథద్వార ఇంటింటికీ తాగు నీరు, అర్హులైన



సాయిపూర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

పేదలకు ఆసరా పింఛన్లు ఇస్తున్నామన్నారు. పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు కార్పోరేట్ స్థాయిలో వైద్యసేవలు, విద్యార్థులకు గుణా త్మకమైన విద్యను అందించుటకు గురుకులాలు, మోడల్ స్కూల్‌తో పాటు ప్రభుత్వ పాఠ శాల, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.16 వేల రైతు బంధు, సౌభాగ్యలక్ష్మి పేరుతో పేద మహిళలకు రూ.3000, రూ.400లకే వంటగ్యాస్, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం, కేసీఆర్ ఆరోగ్యరక్ష ద్వారా వైద్య చికిత్సలకు రూ.15 లక్షలు, రేషన్‌పై సన్న బియ్యం, అర్హులైన వారికి రూ.5016 ఆసరా పెన్షన్లు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, స్వశక్తి మహిళా గ్రూపులకు భవనాలతో పాటు పలు నూతన పథకాలను ప్రవేశ పెట్టను న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజుగౌడ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పరుషోత్తంరావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దీప, గులాబీ నేతలు నయీం, పట్లోళ్ల నర్సింహులు, పరిమళ, శోభారాణి, సంగీతఠాకూర్ తదితరులున్నారు.

## లంబాడీల అభ్యున్నతికి సర్కార్ కృషి

**- పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి**



కులకచర్ల, అక్టోబర్ 29 : సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహారాష్ట్ర పుణేలో లంబాడీల ఆత్మీయ సమ్మేళనంలో కులకచర్ల మండల లంబాడీల ప్రజాప్రతినిధులు, జడ్పీటీసీ రాందాస్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శంకర్‌నాయక్‌లతో కలిసి పాల్గొన్నారు. లంబాడీల అభ్యున్నతికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుందని తెలిపారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడంతో పాటు తండాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ప్రతి తండాకు బీటీ రోడ్లను వేయించి తండాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేసేందుకు కృషిచేయాలని కోరారు. పరిగి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నానని, తండాల అభివృద్ధికి తనవంతుగా కృషిచేస్తున్నానని తెలిపారు. పుణేలో ఉన్న పరిగి నియోజకవర్గానికి చెందిన ప్రతి ఒక్కరు బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల మండల బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు సారా శ్రీనివాస్, బాలు నాయక్, రాజునాయక్, బిందెంగడ్డ సర్పంచ్ తుల్జనాయక్, బంజారరా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఊరూరా బీఆర్‌ఎస్ ప్రచార హోరు..



పెద్దేముల్ : మహిళా సంఘాలతో సమావేశమైన తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాతృమూర్తి, వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదిని

పెద్దేముల్, అక్టోబర్ 29 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రోహిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాతృమూర్తి, వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదిని అన్నారు.ఆదివారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పర్యటించి మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై దిశానిర్దేశం చేశారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు శకుంతల, మన్సాన్‌పల్లి సర్పంచ్ రుక్కిబాయి, ఆయా గ్రామాల మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

**పూడూరు:** బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి మహేశ్ రెడ్డిని గెలిపంచాలని ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సోదరి అర్చనారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పూడూరు మండలం చన్గోముల్, బార్లపల్లి గ్రామాల్లో ఆమె ప్రచారం నిర్వహించారు. ఆమెపాటు పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, జడ్పీటీసీ మేఘమాల, సర్పంచ్ మల్లిక, ఎంపీటీసీ శ్యామలా మాణిక్యరెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారొద్దీన్, పార్టీ నాయకులు రహిస్‌ఖాన్, రాంచంద్రారెడ్డి, అంబయ్య, పూడూరు సుజాత, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

**బంట్వారం:** తెలంగాణ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని మండల బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి సుధాకర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం తొరుమామిడి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

**మర్పల్లి:** బీఆర్‌ఎస్‌తోనే సబ్బండ వర్గాల సంక్షేమమని బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు అశోక్ అన్నారు.. ఆదివారం మండల పరిధిలోని పట్లూర్ గ్రామం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోహిజ్, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు అశోక్, మైనార్టీ మండల అధ్యక్షుడు షఫీ, నాయకులు లాజర్, నర్సింహులు, ప్రభాకర్ పాల్గొన్నారు.

**ధారూరు:** త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నిల్లో వికారాబాద్ అసెంబ్లీ నియోజక వర్గంలో ఎగిరేది గులాబీ జెండానేనని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజూంనాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నాగసముందర్, రాంపూర్ తండా ధారూరు, గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, పార్టీ మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు కావలి అంజయ్య, రాజుగుప్తా రైతు బంధు సమితి అధ్యక్షుడు వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్‌కుమార్, మండల యువజన విభాగం అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, నాయకులు రవీందర్ నాయక్, హఫీజ్, రాములు, అనంతయ్య, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సిములు, రవి, వెంకటయ్య, రాములు, చంద్రయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆగం కావొద్దు..ఆలోచించండి



గిరిగేట్పల్లి వార్డులో బీఆర్‌ఎస్ శ్రేణుల ర్యాలీ

## వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్: అనంతగిరిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్, అక్టోబర్ 29 : ప్రజలను మరో సారి మోసం చేసేందుకు కంకణం కట్టుకున్న కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని బూర్గుపల్లి, అనంతగిరిపల్లి, గెరిగెట్‌పల్లి, కొంపల్లి వార్డుల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు ప్రజలు నమ్మకనే రెండు సార్లు వద్దనుకున్నారన్నారు. వాళ్లు అరవై ఏండ్లు పాలించి ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదన్నారు. రైతుల కోసం రైతుబంధు పథకం ప్రవేశపెడితే.. కాంగ్రెస్ పార్టీ వారు రైతు బంధును నిలిపివేసి వారిని ఇబ్బందుల పాలు చేయాలనే ఆలోచనతో ఉన్నారని తెలిపారు. బీఆర్‌ఎస్ హయాంలోనే వికారాబాద్ ప్రాంతానికి మెడికల్ కళాశాల, డిగ్రీ కళాశాల, రైల్వే బ్రిడ్జి, మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, కౌన్సిలర్ పుష్పలతారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, కౌన్సిలర్లు అనంత్‌రెడ్డి, అనీతా అనంతయ్య, కృష్ణ, కృష్ణారెడ్డి, నవీన్‌కుమార్, సురేశ్, గోపాల్, పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు కడియాల వేణుగోపాల్, నాయకులు సుభాష్, సురేశ్, మల్లేశం, కొంపల్లి లక్ష్మణ్‌గౌడ్, బాబు, షకీలు తదితరులు పాల్గొన్నారు.

### మరోసారి గెలిపించండి: సబితాఆనంద్

రాష్ట్రంలో గ్రామాలు, తండాలు అభివృద్ధికి నోచుకుంటున్నాయంటే సీఎం కేసీఆరే కారణమని ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత అన్నారు. ఆదివారం వికారాబాద్ మండల పరిధిలోని కొటాలగూడ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటువేసి మరో సారి ఎమ్మెల్యే ఆనంద్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాములునాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



వికారాబాద్: కొటాలగూడలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సతీమణి డాక్టర్ సబితా